పదవులతో పనిలేకుండా ప్రజల మన్ననలు పొందాలి

● ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నిడమనూరు : మాజీ జడ్పీటీసీ రామేశ్వరిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, అధికారులు

నిడమనూరు, జూలై 7 : ప్రజా ప్రతినిధులు పదవులతో పని లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఆదివారం ఎంపీడీఓ జి. వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఎంపీటీసీల సన్మాన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభిమానంతో ఎన్నికల్లో గెలుపొంది ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడటం అదృష్టమన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నూతన పంచాయతీల ఏర్పాటు కారణంగానే ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం లభించిందన్నారు. అనంతరం తాజా మాజీ ఎంపీపీ బొల్లం జయమ్మ, మాజీ జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, ఎంపీటీసీ లను శాలువాతో సన్మానించి మోమొంటోలు అందజేశారు. దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య సహకారంతో ఎంపీపీ గా పనిచేసే అవకాశం దక్కిందని జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటానని మాజీ ఎంపీపీ బొల్లం జయమ్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, నాయకులు పోలె డేవిడ్, కట్టెబోయిన గుర్వయ్య యాదవ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు యడవల్లి రంగశాయిరెడ్డి, మేరెడ్డి వెంకట్రాములు, అంకతి వెంకటరమణ, మేరెడ్డి వెంకట్‌బాబు, ఉన్నం చిన్నవీరయ్య, బొల్లం శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు భాస్కరి నాగేంద్ర నారాయణ, యాదయ్య, విశ్వనాథుల రాణి, చిలుముల సంతోష్, మంజుల శ్రీనివాస్, చింతమల్ల ప్రమీలవెంకన్న తదితరులున్నారు.

ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి

● ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి

రామగిరి, జూలై 7: ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయులు పదోన్నతుల్లో మిగిలిపోయిన లెస్ట్ ఓవర్ ఖాళీలను వెంటనే అర్హులైన వారితో భర్తీచేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖలో చాలాకాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతులు సమర్థవంతంగా, అన్ని కోర్టు కేసులను పరిష్కరించి వేగంగా, విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి జరిపించినందున ప్రభుత్వానికి, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో ఒకే ఉపాధ్యాయుడికి రెండు లేదా మూడు పోస్టుల్లో ప్రమోషన్‌కి అర్హత ఉన్నందున ప్రమోషన్ల తర్వాత నాన్ జాయినింగ్ పోస్టులు చాలా మిగిలయ్యాన్నారు. వీటిని కూడా ప్రస్తుత ప్రమోషన్ లిస్ట్‌నే కొనసాగిస్తూ అన్ని ఖాళీలను ప్రభుత్వం చొరవ తీసుకొని, ఇదే మాసంలో నింపితే విద్యాశాఖలోని అన్ని పాఠశాలల్లో ఖాళీలు లేకుండా ఉంటుందన్నారు. కొన్నేండ్లుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు, సర్వీస్ పర్సన్లు లేక శుభ్రత కొరబడిందని, గ్రామపంచాయతీలు ప్రభుత్వ పాఠశాలల శుభ్రతను పట్టించుకోవట్లేదని, పాఠశాలలు ప్రారంభమై నెల కావస్తున్నందున ప్రతి పాఠశాలకు సర్వీస్ పర్సన్‌ను, స్కావెంజర్‌ను తక్షణమే నియమించాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, ఉపాధ్యక్షులు బక్కా శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సీహెచ్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణ కమిటీ సమావేశం

ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు

మిర్యాలగూడటౌన్, జూలై 7 : పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక జాస్తి సుబ్బారావు ఫంక్షన్‌హాల్‌లో విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ముదిరాజ్‌లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు హాజరై అమ్మవారి గుడి నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ శక్తి వంచన లేకుండా పనిచేయాలని తీర్మానించారు. ఆలయ నిర్మాణం దాతలు సహకరించాలని కోరారు. సమావేశంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కోలసైదులు, ముదిరాజ్, గౌరవాధ్యక్షులు మెరుగు రోశయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు బంటు సైదులు, ప్రధాన సెక్రటరీ కోల రామస్వామి, గౌరవ సలహాదారు బంటు శ్రీనివాస్, బంటు లక్ష్మీ నారాయణ, గుడిసె దుర్గాప్రసాద్, బంటు దుర్గయ్య, బం టు గిరి,ప్రతాప్, పృథ్వీ, కోలవెంకన్న, మెరుగు సంజయ్, నక్క భిక్షం, కోల శ్రీను, కొంక వెంకన్న, కొంక శ్రీనివాస్, అమదారపు మురళి, శేఖర్, రవి, రాంబాబు, రమేశ్, వెంకటేశ్వర్లు, నాగయ్య పాల్గొన్నారు.

నీట్ కౌన్సెలింగ్‌పై అవగాహన

అవగాహన కల్పిస్తున్న అబ్దుల్ రబీ అదీప్

రామగిరి, జూలై 7: నల్లగొండలోని మిర్యాలగూడ రోడ్డులోని ఎస్‌బీఆర్ గార్డెన్స్‌లో 'నీట్-2024' కౌన్సెలింగ్‌పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నీట్ శిక్షణ నిపుణులు అబ్దుల్ రబీ అదీప్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కౌన్సెలింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఏఏ ఖాన్, డాక్టర్ జాకీర్‌హుస్సేన్, జూవైన్ హమ్మీ, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★ ప్రముఖ హోటల్‌లో చిట్యాల మరియు చౌటుప్పల్ నందు పని చేయుటకు వెలకమ్ గర్ల్స్, సర్వీస్ గర్ల్స్ మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. సంప్ర: 7675910480.
NT-325870

LOST OF DOCUMENT

Anugu Jaipal Reddy S/o.Pulla Reddy, R/o.Tupranpet నా యొక్క ప్లాటు డాక్యుమెంట్ నెం.2504/1999 ప్లాటు నెం.1788 Sy.No.35/E/1, 35/E మరియు 34/0 గ్రా॥ తూప్రాన్‌పేట, మం॥ చౌటుప్పల్, జి॥యాదాద్రి భువనగిరి, జిల్లాకు సంబంధించిన లింక డాక్యుమెంట్ పోయినది దొరికినవారు సంప్ర॥ సెల్ నెం.9849343913.
NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

అడుగడుగునా గుంతలు..

● ఆధ్వానంగా కురుమర్తి రోడ్డు
● అవస్థలు పడుతున్న వాహనదారులు

గుంతల మయంగా మారిన కురుమర్తి రోడ్డు

కట్టంగూర్, జూలై 6 : కట్టంగూర్ నుంచి కురుమర్తికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. 8 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్డుకు అడుగడుగునా గుంతలు పడినాయి. దాంతో వాహనదారులు ఈరోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. సుమారు 20 ఏండ్ల క్రితం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన్ కింద బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ రోడ్డు ధ్వంసం కావడంతో ఓ సారి తూతూ మంత్రంగా మరమ్మతులు చేపట్టి చేతులు దుపుకున్నారు. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో మండలంలోని గార్లబాయిగూడెం, తేలువారిగూడెం గ్రామాలతో పాటు శాలిగౌరారం మండలం ఆకారం, వల్లాల, గురజాల గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం కురుమర్తి గ్రామం మీదుగా కట్టంగూర్‌కు రాకపోకలు సాగించాలంటే జంకుతున్నారు. పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో రెండు వాహనాలు ఎదురెదురుగా వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. సత్యనారాయణపురం, కురుమర్తి శివారులో రోడ్డు మధ్యలో గోతులు పడడంతో అందులో పడి ఎంతో మంది ద్విచక్ర వాహన దారులకు గాయాలయ్యాయి. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పూర్తిస్థాయిలో మరమ్మతు చేపట్టాలి

నిత్యం రద్దీగా ఉంటే కట్టంగూర్ నుంచి కురుమర్తికి వెళ్లే రోడ్డును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలి. 20 సంవత్సరాల క్రితం నిర్మించి రోడ్డు వర్షాలకు ధ్వంసమై రోడ్డుపై గుంతలు పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఐదేండ్లుగా నుంచి వాహనదారులు రోడ్డు పై ప్రయాణించాలంటే భయాంతోళన చెందుతున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం స్పందించి కట్టంగూర్, శాలిగౌరారం మండల ప్రజల నిత్యం రాకపోకలు సాగించే ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలి

-బీరెల్లి రామచంద్రయ్య, మాజీ ప్రజాప్రతినిధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

రేషన్ దుకాణాలు ప్రారంభం

మునుగోడు : గంగోరిగూడెంలో రేషన్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు, జూలై 7 : మండలంలోని గంగోరిగూడెం, బీరెల్లిగూడెం, లక్ష్మీదేవిగూడెం, రావిగూడెం, చొల్లేడు గ్రామాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్‌దుకాణాలను డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు సమయపాలన పాటిస్తూ లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. ఆనంతరం మండలంలోని డీలర్లు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు.కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఉడుత సైదులు, కాంగ్రెస్ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

పాల్వాయి స్రవంతి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు

మునుగోడు,జూలై 7 : మండల కేంద్రానికి చెందిన యాట సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి స్రవంతి పంపించిన రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని ఆ నిరుపేద కుటుంబానికి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించి సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్వాయి వెంకట్ రెడ్డి, ఈద శరత్‌బాబు, దోటి కర్ణాకర్, పందుల సురేశ్, ఐతగోని విజయ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

చీన్యానాయక్ సేవలు చిరస్మరణీయం

● డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

చీన్యానాయక్ వర్ధంతిలో పాల్గొన్న నాయకులు

దామరచర్ల, జూలై 7: బీఆర్ఎస్ నాయకుడు చీన్యానాయక్ సేవలు చిరస్మరణీయమనీ డీసీఎంఎస్ వైస్ చైర్మన్ డీ నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపేట తండాలో చీన్యానాయక్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నారాయణరెడ్డి మాట్లాడుతూ చీన్యానాయక్ కొత్తపేట తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సహకారంతో విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ సేనా జిల్లా కన్వీనర్ ప్రకాశ్‌నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ బైరం సంపత్, మాజీ ఎంపీటీసీ వీరూనాయక్, రామ్‌సింగ్, సచిన్ నాయక్, సైదానాయక్, లచ్చూనాయక్, అమృనాయక్, బిచ్చూనాయక్ తదితరులున్నారు.

రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలి : సీపీఎం



హాలియాలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

హాలియా, జూలై 7 : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి సమస్య పరిష్కారానికి కూర్చొని మాట్లాడుకోవడం శుభ పరిణామమని, ఇందులో రాజకీయాలకంటే రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలని మాజీ ఎమ్మెల్యే సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. హాలియాలోఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా,గోదావరి జలాల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కో రారు. అలాగే రాష్ట్రానికి రావాల్సిన విద్యుత్ బకాయిలను, ఉద్యోగుల బదిలీలు, ఏపీలో కలిసిన గ్రామాలపై చర్చ చేసి మంచి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఇద్దరు ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి విభజన హామీలను అమలు చేయించాలన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి అయిలయ్య, నాయకులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, కొండేటి శ్రీను, కందుకూరి కోటేశ్, ఖమ్మంపాటి శంకర్, గోవర్ధనమ్మ, శంకరయ్య, రవినాయక్, మల్లయ్య, సైదులు పాల్గొన్నారు.

బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పాలి

మునుగోడు : రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పాలని సీపీఎం రాష్ట్ర నాయకులు మిరయం వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో పార్టీ నియోజకవర్గ స్థాయి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభు త్వం కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.అనంతరం పార్టీ-ప్రజా సంఘాల నిర్మాణం అనే అంశంపై పలువురు బోధించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున పాల్గొన్నారు.

● తిరుమలగిరి(సాగర్) : ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణాలో రుతుపవనాలు ఆలస్యమైనందున వర్షాలు లేక పంటలకు పెట్టుబడులు పెట్టడానికి రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో నాయకులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, వేములకొండ పుల్లన్న, జటావత్ రవినాయక్, నల్లబెల్లి జగదీశ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలి : బీఆర్ఎస్‌వీ

శాలిగౌరారం, జూలై 7 :కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల హామీల అమలుపై నిరసనకు పిలుపునిస్తే అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇప్పటికైనా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడంతో పాటు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నల్లగొండ అపార్ట్‌మెంట్‌లో చోరీకి యత్నం

నల్లగొండ సిటీ, జూలై 6 : నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో గల ఓ అపార్టుమెంట్‌లో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌బాగ్‌కాలనీలోని రోడ్డు నంబర్ 1 లో ఉన్న తిరుమల అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్‌లో దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లో చోరీకి యత్నించారు. ఫ్లాట్ ఓనర్ కోటేశ్ తన అత్త ఆరోగ్యం బాగా లేక పోవడంతో తాళం వేసి మిర్యాలగూడలో ఉంటున్నారు. ఇంట్లో ఏమి పోలేదని కోటేశ్ తెలుపడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఆయన ఫిర్యాదు మేరకు టూ టౌన్ ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జడ కొప్ప కోలాట ప్రదర్శన

రామగిరి, జూలై 7: నల్లగొండలోని వీటీ కాలనీలోని కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మైదానంలో ఆదివారం సాయంత్రం శ్రీ పంచముఖ హనుమాన్ మహిళా కోలాట బృందం ఆధ్వర్యంలో జడ కొప్పు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి హాజరై వీక్షించి బృందంలోని మహిళలను అభినందించారు. కార్యక్రమంలో కోలాటం మాస్టర్ తొగోటి రమేశ్‌చారి పాల్గొన్నారు.

ఎర్రగుంటతండాలో వైద్య శిబిరం

పెద్దఅడిశర్లపల్లి, జూలై 7 : మండలంలోని యర్రగుంటతండాలో సూర్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పా ల్వాయి వెంకట్‌రెడ్డి దాదాపు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మం దులు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

నకిరేకల్, జూలై 7 : శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన దాన బోయిన శేఖర్ అనారోగ్యంతో నల్లగొండలోని ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతన్నాడు.నిరుపేద కుటుంబ కావడంతో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ రూ.22,200 శేఖర్ భార్య అరుణకు ఆదివారం అందజేశారు.కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేశ్, పొట్టబత్తుల మధు, డిజి శ్రీను, పామనుగుండ్ల ఉపేందర్, దోరెపల్లి అనిల్, పోలగోని రాజు పాల్గొన్నారు.

వీఆర్ఓల సమస్యలను పరిష్కరించాలని వినతి

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న వీఆర్ఓలు

మిర్యాలగూడ, జూలై 7: వీఆర్ఓల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆదివారం వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వీఆర్ఓల సంఘం డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పరిష్కరించేందుకు కృషి చేస్తున్న వీఆర్ఓల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వీఆర్ఓల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దాసరి పీరయ్య, దార వెంకటయ్య, తక్కెళ్ల రవి, పెదమాంత్రీను పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన

అవగాహన సదస్సుకు హాజరైన న్యాయవాదులు

మిర్యాలగూడ టౌన్,జూలై 7 :అడ్వకేట్ ఫర్ జస్టిస్ ది లీగల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నాగార్జున డిగ్రీ కళాశాలలో కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎల్.హెచ్.రావు(తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ సీనియర్ ఫ్యాకల్టీ), హైకోర్టు న్యా య వాది పొడిచేటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సొసైటీ ప్రెసిడెంట్ అలుగుబెల్లి భూపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సదస్సుకు అధిక సంఖ్యలో న్యాయవాద మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి సంస్థ ఉపాధ్యక్షుడు అలుగుబెల్లి స్వరాజ్యం, కార్యదర్శి మచ్చమధుకర్, దాసరాజుశ్రీనివాస్, పృథ్వీరాజ్, గణేశ్, జ్యోతి, ఏపీపీఓ కృష్ణప్రసాద్, లింగంపల్లి శ్రీనివా స్, తడకమళ్ల రామరంగారావు, నల్లపు కృష్ణయ్య, ప్రభాకర్, స్వర్ణలత, పెయ్యాల పసాద్, నామాల శంకర్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో విద్యుత్ ఆధునీకరణ పనులు

కట్టంగూర్‌లో స్తంభం ఏర్పాటు చేసి వైర్లను సరి చేస్తున్న సిబ్బంది

కట్టంగూర్, జూలై 7: కట్టంగూర్, అయిటిపాముల గ్రామాల్లో కొంతకాలంగా విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ట్రాన్స్‌కో అధికారులు ఆదివారం విద్యుత్ ఆధునీకరణ పనులు చేపట్టారు. ఆయా సబ్ స్టేషన్‌లో పరిధిలో పలు గ్రామాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. సిబ్బంది ముందుగా స్తంభాల వైర్లకు ఆనుకున్న చెట్ల కొమ్మలతో పాటు శిథిలావస్థలో చేరిన వాటిని తొలిగించారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి లూజ్ లైనన్లు సరిచేయడంతో పాటు సబ్ స్టేషన్లలో మరమ్మతు పనులు చేపట్టారు. అన్ని గ్రామాల్లో పాతవి తొలగించి కొత్తవి ఏర్పాటు చేసి టూజ్ లైన్లను సరి చేస్తున్నట్లు ఏఈ ఆర్ఎన్‌జే కుమార్ పేర్కొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీకి సన్మానం

తాజా మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ,జూలై 7: తాజా మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్ పదవీకాలం ముగియడంతో స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి విజయరామారావు, తాజా మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పగడాలరఘు,ఎల్వీ శర్మ, కర్నాటి సంతోష్, పంతంగి లక్ష్మీపతి,పగడాల రఘు, పంతంగి సుధాకర్ గౌడ్, పగడాల నగేశ్, మహిబు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నకిరేకల్ : రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేస్తున్న నాయకులు

త్రిపురారం, జూలై 7: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివార ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇరిగి క్రాంతికుమార్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేశారు.

● నకిరేకల్ : స్థానిక మెయిన్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాచర్ల సైదులు సంఘం జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. అంతకు ముందు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉన్న రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బో డ సునీల్, సుదర్శన్, ప్రసాద్ పాల్గొన్నారు.

● మర్రిగూడ : మండలంలోని తమ్మడపల్లిలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు ముదిగొండ రమేశ్ మాదిగ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో యాచారం శివకుమార్ మాదిగ, జిల్లా రమేశ్ ,యంజాల పాల్గొన్నారు.

● చిట్యాల : మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయ